# బీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే

- నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్
- నగర కమిటీ ఆధ్వర్యంలో తోడుదొంగలు బ్రోచర్ ఆవిష్కరణ


2 లో

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శుక్రవారం 25, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## వర్తక వ్యాపారులకు అన్ని విధాలా

# అండగా ఉన్నాం

- ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ



శ్రీకారం



**వనం నాగయ్య, కెరటం న్యూస్:**

ఖమ్మం వర్తక, వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉన్నామని, ఏ నాడు మీకు భారం కాలేదని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మం బడ్జెట్ హెూటల్ నందు నగర ఆర్యవైశ్యుల అధ్వర్యంలో జరిగిన ఖమ్మం ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశంలో మంత్రి పువ్వాడ పాల్గొని మాట్లాడారు. గడచిన 9ఏళ్ళల్లో ఏనాడు మీకు భారంగా లేమని, మీ వ్యాపారాలకు చేదోడు వాదోడుగా, అండగా ఉన్నామన్నారు. ముల్లుకర్ర పట్టుకుని మీ వ్యాపారాలకు, త్రీటౌన్‌కి కాపలాగా ఉంటానని సరిగ్గా 9ఏళ్ల క్రితం చెప్పిన విధంగా నేటి వరకు అదేవిధంగా కట్టుబడి ఉన్నానని చెప్పారు. త్రీ టౌన్‌ను అభివృద్ధి చేయాలని తపించామని, ఆర్య వైశ్యులు మన కుటుంబ సభ్యులు అని మా నాన్న పువ్వాడ నాగేశ్వరరావు గారు చెప్పిన విధంగా మీకు ప్రతి నిత్యం అండగా కాపలాదరుడిగా ఉన్నామని స్పష్టం చేశారు.

త్రీటౌన్ అభివృద్ధి జరగాలంటే ముందు గోళ్ళపాడు ప్రక్షాళన కావాలని భావించి సరిగ్గా 2018 ఏప్రిల్ 19వ తేదీన నా పుట్టిన రోజు సందర్భంగా త్రీటౌన్‌లో ఏదైన మంచి పనికి చుట్టాలని, ఆ పని జీవితాంతం గుర్తుండి పోవాలనే ఉద్దేశంతోనే వాసవి గార్డెన్స్ వద్ద గోళ్ళపాడు ఛానల్ శుభ్రం చేసే కార్యక్రమంను నేనే స్వయంగా దిగి శుభ్రం చేసే పనిని ప్రారంభించామని అన్నారు. అది నేడు త్రీ టౌన్ మొత్తం ప్రాంతానికి, లక్షల మందికి ఆహ్లాదం పంచుతుందని అన్నారు. మొత్తం మురిగును తీసేసి అండర్ గ్రౌండ్ డ్రైన్ నిర్మించి, మిగతా 2లో..

## కార్యకర్త మరణంతో

# కన్నీరు పెట్టిన షర్మిల

- మానవత్వం చాటి కుటుంబానికి రూ. 3లక్షలు అందజేత
- ఇంటి నిర్మాణానికి హామీ..

**వనం నాగయ్య, కెరటం న్యూస్**

నటించే నాయకుల మధ్య నిజమైన మానవత్వం చాటుకుని మాజీ ముఖ్యమంత్రి డా.వై ఎస్ రాజశేఖరరెడ్డి కుమార్తె, వైఎస్ అర్ టిపీ నాయకురాలు షర్మిల అందరి అభినందనలు అందుకున్నారు. తన కార్యకర్త మరణించాడని తెలుసుకుని హుటాహుటిన హైదరాబాద్ నుండి ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలానికి వచ్చి కార్యకర్త మృతదేహాన్ని చూసి బోరున విలపించారు. తన పార్టీకోసం అ కార్తకర్త పడిన తపన గుర్తుచేసుకుని మిగతా 2లో..





## బీఆర్ఎస్‌తోనే బీసీ కుల వృత్తులకు

# ఆర్థిక చేయూత

- ఎమ్మెల్సీ తాతా మధుసూదన్
- గత పాలకుల హయాంలో కులవృత్తులను ప్రోత్సహించిన పాపానే పోలేదు
- తెలంగాణ రాష్ట్రంలో సృష్టించిన సంపదను ప్రతి తెలంగాణ బిడ్డకు అందించడమే కేసీఆర్ లక్ష్యం
- 170 లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు పంపిణీ

2వ పేజీలో..

## వర్తక వ్యాపారులకు అన్ని విధాలా

# అండగా ఉన్నాం

(మొదటిపేజీ తరువాయి..)

ఉపరితలంపై 10 సుందరమైన పార్కులు నిర్మించడం జరిగిందన్నారు. తద్వారా ఇక్కడ నివాసం ఉండటానికే ఆలోచించిన పరిస్థితుల నుండి ఇక్కడే ఉంటాం అనే స్థాయికి భూములు ధరలు పెరిగాయని, మీ ఆస్తుల విలువ వేల నుండి లక్షల్లోకి పెరిగిందన్నారు. సగటు మనిషి చివరి మజిలీ అయిన స్మశాన వాటికలు ఒకప్పుడు దుర్భరంగా ఉండేవి.. కనీసం ఆఖరి మజిలీలో అయిన ప్రశాంత వాతావరణంలో అంతిమ సంస్కారం సజావుగా జరగాలనే సంకల్పంతో నాలుగు వైపులా అత్యద్భుతంగా వైకుంఠదామలు నిర్మించి మీకు అందజేశమని అవన్నీ మి కళ్ళ ముందే ఉన్నాయన్నారు.

అభివృద్ధి ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందించాలని బలంగా కోరుకుంటున్నానని అన్నారు. మొదలు పెట్టిన అనేక పనులు మధ్యలోనే ఆగకుండా.. అత్తిలి సత్తి అర గుండు మాదిరిగా కాకుండా.. పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వాలని కోరారు. ఇంకా నగరంలో చేయాల్సిన అనేక పనులు మిగిలి ఉన్నాయని, వాటన్నిటినీ పూర్తి చేయాల్సిన బాధ్యత నాపై ఉందని, అందుకు మళ్ళీ నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించడం ద్వారా పూర్తి అవుతాయని అన్నారు. భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, రాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఖమ్మం నగరాభివృద్ధికి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పిన దానికంటే అత్యధికంగా చేశారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, షిరిడి సాయి బాబా ట్రస్ట్ చైర్మన్ వేములపల్లి వెంకన్న, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణరావు, బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొప్పు నరేష్ కుమార్, జీవీ మాల్ అధినేత గుర్రం ఉమా మహేశ్వర రావు, ఎఎంసీ డైరెక్టర్ దేవత అనిల్, ఆర్య వైశ్య ప్రముఖులు గోళ్ళ రాధాకృష్ణ, జీ శ్రీనివాస్, మిత్ర ఫౌండేషన్ చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్, కొత్త వేంకటేశ్వర రావు, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్ రావు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌తోనే బీసీ కుల వృత్తులకు

# ఆర్థిక చేయూత

భద్రాచలం, కెరటం న్యూస్ ప్రతినిధి

మండలాలకు చెందిన 170 మంది బీసీ కుల వృత్తుల లబ్ధిదారులకు చెక్కులు ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం నందు లక్ష రూపాయల చొప్పున మొత్తం కోటి 70 లక్షల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తాతా మధుసూధన్ ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు పొదెం వీరయ్య గారు భద్రాచలం శాసనసభ్యులు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీ తాతా మధుసూధన్ గారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గారు కులవృత్తులకు పెద్దపీట వేశారు, సీఎం కేసీఆర్ గారి పాలన స్వర్ణ యుగంని తలపించే విధంగా ఉందని, కులవృత్తిదారులకు చేయూతను అందించాలనే ఆలోచనతోనే




తెలంగాణ ప్రభుత్వం బీసీ కులవృత్తిదారులకు ఒక్కొక్క కుటుంబానికి లక్ష చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు, రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు ఏదో రకంగా ప్రభుత్వం నుంచి సహాయం పొందుతున్నామన్నారు మనమంతా బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ గారిని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగుతున్నదని అర్హులైన వారందరికీ ప్రతినెల దశలవారిగా అందజేయడం జరుగుతున్నదని వివరించారు, ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోని అభివృద్ధి సాధించాలని కోరారు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుంది అన్నారు. కల్లుగీత కార్మికులకు గొల్ల కురుమలకు ఉచితంగా గొర్రెల పంపిణీ పంపిణీ చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుంది అన్నారు, మత్యకారులకు ఉచితంగా చేపల పిల్లల పంపిణీ చేసిన సీఎం కేసీఆర్ గారు అన్ని వర్గాల నిమిత్తం కృషి చేస్తున్నారు. ఇది కేసీఆర్ గారి పాలనకు దక్షతకు నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం నియోజకవర్గ బీఆర్ యస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు గారు, నాయకులు మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.





## కార్యకర్త మరణంతో

# కన్నీరు పెట్టిన షర్మిల

(మొదటిపేజీ తరువాయి..)

దుఃఖ పడ్డారు. మనిషిపై ఉన్న ప్రేమ చనిపోయినప్పుడు , కష్టం వచ్చినప్పుడు బహిర్గతం అవుతుందని అన్నట్టుగా ఆ కార్తకర్త కుటుంబానికి అండగా నిలిచేందుకు షర్మిల ముందుకు వచ్చారు. వివరాల్లోకి వెళితే... ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలంలోని మేకాల కుంట గ్రామానికి చెందిన వైయస్సార్ టిపి యువజన నాయకుడు పఠాన్ అమన్ అకాల మృతి చెందారు. యువనాయకుని మరణవార్త తెలిసి కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చిన షర్మిల అమన్ భౌతికయంపై పూలమాలవేసి నివాళులు అర్పించి కన్నీటి పర్యంతమయ్యారు. వైఎస్ షర్మిల తన కార్యకర్త అమన్ నుదుటిపై



ముద్దుపెట్టి .. షర్మిల కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రూ.3 లక్షలు అందించారు. పేద కుటుంబానికి ఇల్లు నిర్మిస్తానని హామీ ఇచ్చారు. షర్మిల చూపిన మానవత్వానికి అక్కడున్నవారంతా కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్, బీజేపీ

# దొందూ దొందే..

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

బీఆర్ఎస్ బిజెపి దొందు దొందే అని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ ఆరోపించారు. గురువారం నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తోడుదొంగలు అనే బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీఆర్ఎస్ అంటే బిజెపి రిస్తే దార్ సమితి అని తెలిపారు. అధికారం అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ల్యాండ్, సాండ్, వైన్, మైన్ మాఫియా చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాలేశ్వరం పేరుతో ఖజానా ఖాళీ చేసి ప్రజలపై 5 లక్షల కోట్ల అప్పు మోపారని ఆరోపించారు. మియాపూర్ లో రూ.40,000 కోట్ల విలువైన భూమిని బీజేపీ రిస్తేదార్ సమితి నాయకులు అక్రమంగా దోచేసిర్రు. దరిద్రపు ధరణితో లక్షలాది మందికి పైగా దళితులు, గిరిజనుల, రైతుల భూముల హక్కులను కాలరాసారని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడుదొంగల దోచుకుంటున్నారని రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 2 వ డివిజన్ కార్పొరేటర్ మలిదు వెంకటేశ్వర్లు,మైనారిటీ సెల్ నాయకులు బిహెచ్ రబ్బానీ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షులు కొంటేముక్కుల నాగేశ్వర రావు, నగర సేవా దల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ ,ఖమ్మం నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్, గజ్జి సూరి బాబు,సత్యం బాబు, అబ్దుల్ అహద్,సయ్యద్ మహమూద్, వసీం, మున్వార్, మహమూద్ తది తరులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాకు తుమ్మల

- తుమ్మల రాక కోసం భారీ ఏర్పాట్లు
- అయన నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి..
- నాయకన్‌గూడెం నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ
- బీఆర్ఎస్‌కు షాకిస్తారని చర్చ..

వనం నాగయ్య, కెరటం న్యూస్

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేరు తెలియని వారు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉండరంటే అతిశయోక్తి లేదు. అంతటి సుదీర్ఘ రాజకీయ జీవితం అయనది. ఇటీవల తుమ్మలకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆయన అభిమానులు, కార్యకర్తలు అధికార బీఆర్ఎస్ పై తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర కలిగిన తమ నాయకునికి అవమానాలు, అన్యాయం చేస్తున్నారంటూ మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే శుక్రవారం ఖమ్మం రానున్న తుమ్మలకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఖమ్మం జిల్లా సరిహద్దు నాయకునిగూడెం నుంచి ఖమ్మం వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు ఎర్పాట్లు చేశారు.

**కేసీఆర్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉన్న తుమ్మల..**

పాలేరు టికెట్ ఆశించి అది రాకపోవడంతో పాలేరుతో పాటు వివిధ నియోజకర్గాల్లో తుమ్మల అనుయాయిల సమావేశాలు రాయబారాలు బుజ్జ గింపులపై తుమ్మల అసహనం వ్యక్తం చేస్తు న్నారని టాక్. పార్టీలో కనీస గౌరవమర్యాదలు లేకపోవడంపై ఆగ్రహంగా ఉన్నారని విశ్వసనీయ సమాచారం. మాజీమంత్రి తుమ్మల



నాగేశ్వరరావు రాజకీయ అడుగులపై నేడు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాపితంగా ఆసక్తి నెలకొన్న ది. బీఆర్‌యస్ నుంచి పాలేరు టికెట్ ఆశించి రాకపోవడంతో రగిలి పోతున్నారు. తన రాజకీయ జీవితంపై తాడోపేడో తేల్చుకునేందుకు తుమ్మల సిద్దపడుతున్నారు ఆయన కాంగ్రెసులోకి వెళుతున్నారని కొందరు లేదు. బీజేపీలోకి వెళుతున్నారని కొందరు అంటున్న ఆయ న నుంచి ఎలాంటి సంకేతాలు ఇంతవరకు లేవు పాలేరు లేదా ఖమ్మం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయాలని అనుయాయిలు ఆయనపై తీవ్ర వత్తడి తెస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరాలని బలంగా ఆయన హితులు సన్నిహి తులు కోరుతున్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులూ ఆయనతో టచ్‌లోకి వచ్చారు. రెండు మూడు రోజుల్లో రెండు పార్టీలకు చెందిన వా రు దమ్మపేట మండలంలోని ఆయన స్వగ్రా మం గండుగులపల్లికి రానున్నట్లు సమాచా రం. ఆయన రాజకీయ నిర్ణయంపై తర్జనభర్జ నలు జరుగుతున్నాయి. అయితే ఏ పార్టీలో చేరిన సహచరుల కోరిక మేరకే జరుగుతుం దని విశ్వసనీయ సమాచారం. శుక్రవారం ఖమ్మం వస్తున్నా ఆయనకు నాయకంగూడెం టోల్ ప్లాజా వద్ద 1000 కార్లతో ఘన స్వాగతం పలికి ఖమ్మం వరకు భారీ కార్ల ర్యాలీ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితం ఉన్న తుమ్మల రాష్ట్ర మంత్రిగా , ఎమ్మెల్యేగా జిల్లాకు సేవలు చేశారు. కొన్ని సార్లు ఓటమి చవి చూసినప్పటికీ ప్రజాజీవితంలో ఆయనకు మంచి పేరు ఉంది. జిల్లా అభివృద్ధి ప్రదాతగా ఆయనకు బిరుదు ఉంది. నాడు ఎన్టీఆర్ స్ఫూర్తితో టీడీపీలో చేరిన తుమ్మల ఆయన మంత్రి వర్గంలో మంత్రి అయ్యారు. తరవాత చంద్రబాబు హయాంలో కూడా భారీ నీటిపారుదల రోడ్లు భవనాలు లాంటి ముఖ్యమైన శాఖలు నిర్వహించారు. జిల్లాను 3 దశాబ్దాలకు పైగా శాసించారు. పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీలో ఆయన మాట కు తిరుగు లేదు. జిల్లాలో అనేక మందికి టికెట్స్ కేటాయించ డంలో ఆయన మాటకు తిరు గులేదు. కానీ నేడు పరిస్థితి పూర్తిగా మారి పోయింది. ఆయనకు టికెట్ కోసం దేహి అని అడగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆయన స్వభావానికి ఆలా అడగటం విరుద్ధం 2023 ఎన్నికల్లో కేసీఆర్ టికెట్ ఇస్తాడని నమ్మకం తో ఉన్న తుమ్మలకు టికెట్ ఇవ్వకుండా కేసీఆర్ ప్రభావానికి గురిచేయడం



తట్టుకోలేక పోతున్నారు. తన రాజకీయ జీవితానికి ఘనమైన ముగింపు ఇవ్వాలని అనుకున్న తుమ్మలకు జరిగిన పరాభవంపై అనుయాయిలు కూడా జీర్ణించుకోలేక పోతున్నారు . తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇక్కడ టీడీపీ ఉనికి ప్రస్నార్ధకం కావడంతో సీఎం కేసీఆర్ పిలుపు మేరకు టీఆర్‌యస్ లో చేరారు. మొదట కేసీఆర్ కూడా తుమ్మలకు మంచి ప్రాధాన్యత ఇచ్చి ఎమ్మెల్సీని చేసి ముఖ్యమైన రోడ్ల భవనాల శాఖను అప్పగించారు. తర్వాత 2015 లో జరిగిన పాలేరు ఉపఎన్నికల్లో పోటీచేసి ఘన విజయం సంధించారు. తిరిగి 2018 లో పాలేరు నుంచి టికెట్ పొందిన తుమ్మల మంత్రిగా ఉండి అనూహ్య రీతిలో ఓడిపోయారు దానికి కారణం తెలిసినప్పటికీ సీఎం కేసీఆర్ తుమ్మలను పక్కన పెట్టారు. అనేక సార్లు కేసీఆర్ ను కలవాలని అనుకున్న టైం ఇవ్వలేదు. చివరకు ఖమ్మం లో జరిగిన సభాసందర్భంగా దగ్గరగా తీసుకున్నప్పటికీ టికెట్ ఇవ్వకపోవడంపై జిల్లా రాజకీయాల్లో ప్రకంపనలు జరిగే అవకాశాలు ఉన్నాయి.



# కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై దశలవారీ ఆందోళనలు

- విలేకరుల సమావేశంలో ఎఐఎడబ్లు యు ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, ఎఐకెయస్ జాతీయ సహాయ కార్యదర్శి టి.సాగర్

ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్

సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సంయుక్త సదస్సు ఆగస్టు 24న ఢిల్లీలో తల్కతోరా స్టేడియంలో జరిగిన సంద ర్భంగా అఖిలభారత వ్యవసాయ కార్మిక సం ఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, అఖిల భారత కిసాన్ సభ జాతీయ సహాయ కార్య దర్శి టి.సాగర్ విలేకరుల సమావేశంలో (తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ భవన్ ఢిల్లీ) మాట్లాడుతూ... కేంద్ర బిజెపి ప్రభుత్వం రై తాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల ను నెరవేర్చడంలో విఫలమైందని, కనీస మద్దతు ధరల చట్టం, రుణ విమోచన చట్టం చేయలేదని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించలేదని, 4గురు రైతులు ఒక విలేకరి మరణానికి కారణమైన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి ఆశిష్ కుమార్ మిశ్రా ను మంత్రివర్గం నుంచి తొలగించాలని, రైతాంగంపై అక్రమంగా బరాయించిన కేసుల ను ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. అనేక త్యాగాల ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కి 4 కార్మిక కోడ్లుగా మార్చిందని వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు .ఈ డిమాండ్లపై అక్టోబర్ 3వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రా లు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో నిర సన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చా రు. నవంబర్ 26 27 28 తేదీల్లో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్ర కేంద్రాల్లో మహా పడావులు నిర్వహించాలని తెలుపునిచ్చారు. డిసెంబర్, జనవరి మాసాల్లో దేశవ్యాప్తంగా బస్సు యా త్రలు, జీపు యాత్రలు, పాదయాత్రలు, సైకిల్ మోటార్ ర్యాలీలు, సభలు ,సమావేశాలు నిర్వహించి ప్రజా వ్యతిరేక నరేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాలని ఇందులో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని విద్యావంతులు, మేధావులు ఈ పోరాటానికి అండగా నిలవాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ డిమాండ్లతో పాటు కవులు రైతులకు 2011 చట్టం ప్రకారం రుణార్హత కార్డులు ఇవ్వాలని, అర్హులైన పోడు రైతులందరికీ 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కు పత్రాలు ఇవ్వాలని, పంటలు నష్టపోయిన రైతాంగానికి పరిహారం ఇవ్వడంతో పాటు రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

**తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలేని ఒక్క గ్రామమైన చూపగలరా: పోతినేని సుదర్శన్ (తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు)**

**ముఖ్యమంత్రి కలెక్టర్ ఆఫీసులు ప్రారంభంచిన సందర్భంగా సభలలో భూ సమస్యలు పరిష్కరించేందుకు ధరణి తీసుకొచ్చామని అంటున్నారని కానీ రాష్ట్రంలో భూ సమస్య లేని ఒక్క గ్రామమైన చూపించగలరా అని ప్రశ్నించారు. సమగ్ర భూ సర్వే నిర్వహించి ధరణిలో ఉన్న లోపాలను సవరించాలని డిమాండ్ చేశారు.**

**రైతులను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు: వి.క్రుష్ణయ్య (ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు)**

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి క్రుష్ణయ్య అన్నారు. కనీస మద్దతు ధరలు లేక పోవడం వల్ల రైతాంగం నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు.రాజధాని లేకపోవడంతో అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్ అనాధగా మారిందని, ప్రత్యేక హెూదా లేక పోవడం వల్ల 9లక్షల కోట్లు ఆంధ్ర ప్రదేశ్ నష్టపోయిందని అన్నారు.**

విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సీనియర్ నాయకులు కేశవ్ రావు, సూర్య నారాయణ పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమంతో బీజేపీ, బీఆర్ఎస్

# విధానాన్ని తరిమికొడదాం



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం లో జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అధ్యక్షతన బూత్ లెవెల్ ఏజెంట్ల కొరకు నియమించబడిన నియోజకవర్గ ఇంఛార్జిలు, మండల ఇంఛార్జిలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించనైనది. ఈ సమావేశంలో బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల పై చార్జ్ షీట్ కరపత్రం విడుదల చేసినారు. అదే విధంగా టీపీసీసీ, సీఎల్పీ ఆదేశాల మేరకు తిరగబడదాం తరిమి కొడదాం నినాదంతో పోస్ట్ కార్డ్ సంతకాల సేకరణకు జిల్లా లోని ప్రతి గడపకు కరపత్రం, పోస్ట్ కార్డ్ సంతకం ద్వారా ప్రతి ఒక్కరినీ కలిసి గత పదేండ్లుగా బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించాలని, అరాచక ప్రభుత్వం పై తిరగబడ దాం, అక్రమార్కులను తరిమి కొడదాం నినాదాన్ని ప్రజల వద్దకు తీసకెళ్ళాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, వైరా నియోజకవర్గ ఇంఛార్జి యర్రం బాలగంగాధరతిలక్, పాలేరు నియోజకవర్గ ఇంఛార్జి మదుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా నాయకులు తుల్లూరి బ్రహ్మయ్య, సయ్యద్ ముజా హిద్ హుస్సేన్, ఖమ్మం లోని టౌన్ లో ఇంఛార్జిలు దొబ్బల సౌజన్య, నల్లమల సత్యంబాబు, రబ్బానీ, ఏన్కూరు మండల ఇంఛార్జి కిలారి అనిల్ కుమార్, అంబటి వెంకటేశ్వరరావు, కందుల వీరబాబు, మట్టురి కృష్ణారావు, అజగర్, రామూర్తి నాయక్, పారుపల్లి విజయ్,వడ్లముడి కృష్ణయ్య, హలావత్ వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూ రంశెట్టి కిషోర్, భూక్యా బాలాజీ నాయక్, శివ వేణు, పెద్దబోయిన దుర్గాప్రసాద్, మధిర టౌన్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా, స్వర్ణ నరేందర్, తలారి చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన

# మల్లు నందిని విక్రమార్క



**మధిర/చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం చొప్పకట్లపాలెం గ్రామానికి చెందిన బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి తల్లి బొగ్గుల సుశీల దశదిన కర్మ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మధిర మండలం మర్లపాడు గ్రామానికి చెందిన రామిశెట్టి రాధాకృష్ణ గారి దశదిన కర్మ హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, శీలం శ్రీనివా స్ రెడ్డి అనుమల కృష్ణారావు, కడియం శ్రీను, భాష యూత్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ మాజీ సర్పంచ్ కొండ వెంకటరామిరెడ్డి నారాయణ మరియు మాజీ మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఐలూరి రంగారెడ్డి,నాగిరెడ్డి గుర్రాల శ్రీనివాస్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



**మొగిలి వెంకటేశ్వర్లు దశదిన కర్మలో మల్లు నందిని విక్రమార్క**

పొద్దుటూరు గ్రామానికి చెందిన మొగిలి వెంకటేశ్వర్లు దశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వెంకటేశ్వర్లు చిత్రపటానికి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత మధిర శాసన సభ్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూరపాటి కిషోర్, స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చంద్రయాన్-3 సక్సెస్‌లో మహిళల పాత్ర అభినందనీయం

■ మహిళా సంఘం త్రీ టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగసులోచన

**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్:** చంద్రయాన్-3 సక్సెస్‌లో మహిళల పాత్ర అమోఘం అభినందనీయం అని మహిళా సంఘం త్రి టౌన్ కార్యదర్శి పత్తిపాక నాగ సులోచన అన్నారు. ఈరోజు మహిళా సంఘం త్రి టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 3 టౌన్ లో చంద్రయాన్ త్రి సక్సెస్ అయిన సందర్భంగా అభినందన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా పత్తిపాక నాగ సులోచన మాట్లాడుతూ మహిళలు ఇప్పుడు అనేక రంగాల్లో ముందుండి పని చేస్తా ఉన్నారు కానీ వారికి సరైన తోడ్పాటునందించడంలో ప్రభుత్వాలు సహకరించడం లేదు మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి 2010లో పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బిల్లును ఇంత మటుకు దానిని ఆమోదించడం లేదు ఈ పాలకులు వెంటనే మహిళలకు చట్టసభల్లో స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్లను కేటాయించాలని ఆమె కోరారు అలాగే మహిళలను లైంగికంగా వేధించే వాళ్ళని వెంటనే సరైన శిక్షలు వేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం త్రి టౌన్ నాయకులు బండారు సునీత, చెరుకూరి రాజి, జయ, లలిత, సిరి, ప్రభావతి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

**ఖమ్మం, ఆగస్ట్ 24, కెరటం న్యూస్:** నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు వెలకట్టలేనవని పలువురు వక్తలు పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం డీమార్ట్ ఆటో అడ్డా లో ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేసి, ఎంపీ నామ నాగేశ్వరరావు అందరివాడయ్యారని నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలను కొనియాడారు. అనాథలు, అభాగ్యులు, పేద విద్యార్థులు, మహిళలు, వృద్దులు ఇలా వేలాది మంది పేద వర్గాలకు సాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ట్రస్ట్ సేవలు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక వైపు ప్రజా ప్రతినిధిగా, ఇంకోవైపు ట్రస్ట్ తరపున పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వక్తలు అన్నారు. డీ మార్ట్ ఆటో అడ్డా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిరియాల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ యూనిఫామ్ లేకపోవడం వల్ల ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఎంపీ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, విశ్రాంత విద్యాధికారి అవినేని శేషయ్య, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, అడ్డా ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిరియాల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు జానీ, కృష్ణ, రత్నం, నాగేంద్ర, యాకయ్య, ఉప్పలయ్య, శంకర్, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



## నేడు వైరాకు

# బాణోత్ మదన్‌లాల్

■ వెంకటయ్యపాలెం నుంచి వైరా వరకు ర్యాలీ

**వనం నాగయ్య, కెరటం న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో వైరా నియోజకవర్గ బీఆర్‌యస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత తొలిసారి బాణోత్ మదన్‌లాల్ వైరా నియోజకవర్గానికి శుక్రవారం వస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వైరా కొణిజర్ల, ఏన్కూరు, జూలూరుపాడు, కారేపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున బాణోత్ మదన్‌లాల్‌కు స్వాగతం పలికేందుకు వెంకటాయపాలెం వద్ద ఉన్న కలెక్టరేట్ సమీపంలో ఖాళీ ప్రదేశం వద్ద మదన్ లాల్‌కు స్వాగతం పలికి భారీ బైక్ కార్లు ర్యాలీతో వైరా వరకు చేరుకుంటుంది. ఈ స్వాగత ర్యాలీలో పెద్ద ఎత్తున బీఆర్ యస్ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని వైరాలో బాణోత్ మదన్ లాల్ క్యాంపు కార్యాలయం తెలిపింది.



# ఈనెల 27న నెలనెలా వెన్నెల

## 6వ వార్షికోత్సవం జయప్రదం చేయండి



**ఖమ్మం కల్చరల్, కెరటం న్యూస్**

ఈ నెల 27న నెల నెలా వెన్నెల 73వ నెల కార్యక్రమం 6వ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం 6గం "లకు భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు జరుగుతున్నదని దానిని జయప్రదం చేయాలని నెలనెలా వెన్నెల కార్యదర్శి ఏ. సుబ్రహ్మణ్య కుమార్ విజ్ఞప్తి చేశారు. భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మం నందు నెల నెలా వెన్నెల కార్యక్రమం 6వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వాహకులు గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2007లో నెల నెలా వెన్నెల ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రారంభం అయింది. అని అనేక అంతరాయాలు , కళా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అనేక ఆటంకాలు ఎదురైనా. 2015నుండి ఆగకుండా అమరజీవి అన్నా బత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ ,ప్రజానాట్యమండలి, కళా పరిషత్ ఆధ్వర్యంలో 7వ సంవత్సరంలో అడుగు పెట్టబోతున్నామని కార్యక్రమ విజయానికి తోడ్పడిన ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. వెన్నెల ఇంతటి విజయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుండి అద్భుతమైన నాటికలు నాటకాలు తీసుకొస్తూ వెన్నెలను పరిపుష్టం చేస్తూ ఖమ్మం నిజంగానే కళల గుమ్మం అనే విధంగా నాటక సమాజాలు తోడ్పడ్డాయని, ప్రేక్షకుల ఆదరణ మమ్మల్ని మరింత ఉత్సాహంగా పనిచేయడానికి పురిగొలుపుతున్నాయని పేర్కొన్నారు. మా కృషిని అభినందిస్తూ మా వెన్నంటి ప్రోత్సహిస్తున్న పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా కళలను ప్రోత్సహిస్తున్న భాషా సాంస్కృతిక శాఖ తెలంగాణ పెద్దలకు కళాభివందనలు తెలిపారు.అనంతరం కళాపరిషత్ అధ్యక్షులు కళాపరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేముల సదానంద, అద్యక్షులు మోటమర్రి జగన్మోహన్ రావు, నామ లక్ష్మీనారాయణ ప్రసంగించారు ఈ నెల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు. ఆత్మీయ అతిథులుగా మొగిలి శ్రీనివాసరెడ్డి, సంక్రాంతి ప్రసాదరావు, డాక్టర్ పెంటేల అసాధారణ, డాక్టర్ కావ్య యాలముడి పాల్గొంటారని, కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం లెజెండ్ కళాబందు వి వి అప్పారావు, పౌరాణిక నాటక రంగస్థల ప్రముఖులు పుతుంబాక శ్రీ కృష్ణ ప్రసాద్, సామాజిక కార్యకర్త అన్నం ఫౌండేషన్ అన్నం శ్రీనివాసరావు లకూ అభినందన సత్కారం ఉంటుందనీ, "రైతే రాజు" నాటిక ప్రదర్శన ఉంటుందనీ ఈ నెల జరిగే కార్యక్రమాన్ని ప్రజలు, కళాకారులు, కళాభిమానులు , అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.



## మంత్రి పువ్వాడకు అభినందనలు తెలిపిన ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని ముఖ్యమంత్రి కేసీఅర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు మంత్రి పువ్వాడ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షులు రాం చందర్ అధ్వర్యంలో సాంబశివ రెడ్డి, కేసా వీరన్న, ఐ వీ రమణా రావు, రవి మారుత్, మతిన్, శ్రీకాంత్, భాస్కర్, అప్పారావు, అర్వీ.నాగేంద్ర కుమార్, శ్రీధర్, గొల్లపూడి రాంప్రసాద్, యాదవ్ అభినందనలు తెలియజేశారు.

## మంత్రి పువ్వాడకు అభినందనలు తెలిపిన జిల్లా ఫెర్టిలైజెర్స్ అసోసియేషన్ సభ్యులు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ని ముఖ్యమంత్రి కేసీఅర్ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఫెర్టిలైజెర్స్ అసోసియేషన్ నాయకులు రామడుగు మనోహర్, పునుకుళ్ల రామబ్రహ్మం, ఆధ్వర్యంలో పలువురు సభ్యులు మంత్రి పువ్వాడను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రామడుగు మనోహర్, పునుకొలు రాంబ్రహ్మం అధ్వర్యంలో ఎల్ రవి కుమార్, శ్రిమన్నారాయణ, మోతీలాల్, పృధ్వి, కిషన్ రావు,, వేంకటేశ్వర రావు, కొదుమూరి శ్రీనివాస్ రావు, సుధాకర్, నల్లమోతు రవీంద్ర నాథ్ అభినందనలు తెలిపారు.



## అందరివాడు నామ

- నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం
- నామ ముత్తయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో డీమార్ట్ అడ్డా ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ







**ఖమ్మం, ఆగస్ట్ 24:** నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలు వెలకట్టలేనవని పలువురు వక్తలు పేర్కొన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం డీమార్ట్ ఆటో అడ్డా లో ఆటో డ్రైవర్లకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆటో డ్రైవర్లకు యూనిఫామ్ అందజేసి, ఎంపీ నామ నాగేశ్వరరావు అందరివాడయ్యారని నామ ముత్తయ్య ట్రస్ట్ సేవలను కొనియాడారు. అనాథలు, అభాగ్యులు, పేద విద్యార్థులు, మహిళలు, వృద్దులు ఇలా వేలాది మంది పేద వర్గాలకు సాయం అందిస్తూ భరోసా కల్పిస్తున్నారని అన్నారు. ట్రస్ట్ సేవలు ఎంతో స్ఫూర్తి దాయకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎంపీ నామ నాగేశ్వరరావు ఒక వైపు ప్రజా ప్రతినిధిగా, ఇంకోవైపు ట్రస్ట్ తరపున పేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని వక్తలు అన్నారు. డీ మార్ట్ ఆటో అడ్డా ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిరియాల శేఖర్ గౌడ్ మాట్లాడుతూ యూనిఫామ్ లేకపోవడం వల్ల ఆటో డ్రైవర్లు ఎంతో ఇబ్బంది పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఎంపీ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త, విశ్రాంత విద్యాధికారి అవినేని శేషయ్య, నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు, అడ్డా ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మిరియాల శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు నారాయణ, కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు జానీ, కృష్ణ, రత్నం, నాగేంద్ర, యాకయ్య, ఉప్పలయ్య, శంకర్, రాజు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తఫాను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు రేణుకా చౌదరి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ముస్తఫా, తల్లి అలిమా బి (80) గారు ఇటీవల అనారోగ్యంతో పరమపదించటంతో, వారి నివాసానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి గారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మానుకొండ రాధా కిషోర్, టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.మద్ది శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడవల్లి కృష్ణ, టీపీసీసీ సభ్యులు రామ్మూర్తి నాయక్, కట్ల రంగారావు, వెంపటి రంగారావు, ఐఎన్ టీ యూసీ కొత్తగూడెం జిల్లా ప్రెసిడెంట్ జలీల్, పోటు లెనిన్, పోటు అభిలాష్ చౌదరి, ఉమా మహేశ్వర గుప్త, శ్రీను, మంగు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

